www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య


తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 75 | మంగళవారం | 07, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన




**న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్ననేపథ్యంలో భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా

మిగతా 2లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- తొమ్మిదిమంది భద్రతా బలగాలు హతం
- మరో ఆరుగురి పరిస్థితి విషమం
- బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు



**రాయపూర్,జనవరి6(వార్త వేదిక సూర్య):** ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను

మిగతా 2లో..

## బీఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం



**ఆదిలాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నాం న్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి

మిగతా 2లో..

## ఈ నెల 9న విచారణకు హాజరు కావాలి

- కెటిఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు




**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం

మిగతా 2లో..





## అందుబాటులోకి ఆరాంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్

- లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేంవత్ రెడ్డి
- దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకం : ఎమ్మెల్యే అక్బరుద్దీన్

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘార్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘార్ ఫ్లై ఓవర్ అందు బాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్ పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్,

మిగతా 2లో..

### మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..



- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా..
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని

మిగతా 2లో..



## కృత్రిమ మేధ విస్తరించడంలో కలసి పనిచేస్తాం..

- ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

**న్యూఢిల్లీ,జనవరి6(వార్త వేదిక సూర్య):** కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల


మిగతా 2లో..




## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**హైదరాబాద్, జనవరి 6 (వార్త వేదిక సూర్య):** ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్

మిగతా 2లో..



## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

- లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు



**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడువారాల్లో చర్యలు

మిగతా 2లో..

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి




**న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య):** ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న

మిగతా 3లో..

## కేంద్రం సహకరిస్తే.. ట్రిలియన్ ఎకానమీ

- ప్రధాని మోడీకి సీఎం రేవంత్ వినతి




**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్

మిగతా 2లో..





## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

**వరంగల్,జనవరి6 (వార్త వేదిక సూర్య):** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఈ నెల 9న విచారణకు హాజరు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాత పూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసు లిచ్చారు. ఈ సారి న్యాయవాది సమక్షంలో ప్రశ్నిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

## బిఆర్ఎస్ శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

(మొదటి పేజీ తరువాయి)

బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్థరాత్రి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటు చేసుకుంది. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందు పాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్- బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఉ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్కొంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

## కృత్రిమ మేథ విస్తరించడంలో కలసి పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్థి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి




కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.

హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచ వ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12 శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్‌ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్రఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

# అందుబాటులోకి ఆరాంఘర్-జూపార్క్‌ ఫ్లై ఓవర్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రీపురం, హసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘర్-జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్



ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని అన్నారని.. కానీ చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్టులు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదులను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఓల్డ్ సిటీలో కూడా హైరేంజ్ అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తుందన్నారు. కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్స్ ఇవ్వకుండా స్పోర్ట్స్‌ను పెంచే విధంగా ఉండాలన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఓల్డ్ సిటీలో హిందూ- ముస్లిం అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటారన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## కేంద్రం సహకరిస్తే.. ట్రిలియన్ ఎకానమీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు.



ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవ హారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు.

తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తిచేసి అందిస్తాం అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు.హనుమకొండ బాలసముద్రం హయగ్రీవా చారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు.అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

# మున్సిపాలిటీలు వద్దు.. గ్రామపంచాయతీలే ముద్దు

## మొయినాబాద్ మండల పరిధిలోని 8 గ్రామాలు మున్సిపాలిటీలో కలపవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఎనిమిది గ్రామాల నాయకులు




**మొయినాబాద్ జనవరి 06(వార్త వేదిక సూర్య):** మండలంలో గల 8 గ్రామాల ప్రజలు సోమవారం నాడు కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కార్యాలయం కలెక్టర్ నారాయణ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందచేశారు గత కొద్ది రోజుల క్రితం మొయినాబాద్ మండలంలోని ఎనిమిది గ్రామాలను మొయినాబాద్ మున్సిపాలిటీగా చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల పరిధిలో గల మొయినాబాద్, సురంగల్, హిమత్ నగర్, అజీజ్ నగర్,, ఎనికెపల్లి చిలుకూరు, మూర్తుజ్జగూడా, పెద్ద మంగళారం, గ్రామాలను మున్సిపాలిటీగా చేస్తే 8 గ్రామాల ప్రజలందరూ చాలా ఇబ్బందులకు గురవుతారని గ్రామాల ప్రజలు నష్టపాలు పాలవుతారు ప్రస్తుతం ఇప్పటివరకు కూడా గ్రామాలలో వ్యవసాయ భూములు ఆధారపడి ప్రజలు జీవిస్తున్నారని అన్నారు ఇప్పటివరకు గ్రామాలలో పెంకటిల్లు, రేకులి ఇంటిలో నివసస్తున్నారు.

రైతులు వ్యవసాయం మీద ఆధారపడి కూలీలుగా జీవిస్తున్నారు. గ్రామాలలో పశువులు, మేకలు,గొర్రెలు, ఇప్పటికీ పల్లె వాతావరణంలో జీవిస్తున్నాం ఇప్పటికీ గ్రామాలు ప్రస్తుతం 90% గ్రామీణ వాతావరణం కలిగి ఉన్న 8 గ్రామాలు లో ట్రిబుల్ వన్ జీఓతో 8 గ్రాముల ప్రజలకు శాపంగా మారింది అన్నారు ఇబ్బందులు పడుతున్నాం. ఇందులో మున్సిపాలిటీ నియమ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి 8 గ్రాముల ప్రజలందరూ రాబోయే కాలంలో చాలా రకరకాల సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామాల్లో పల్లె వాతావరణంలో పకృతి వడిలో జీవించాలంటే మున్సిపాలిటీలు వద్దు గ్రామ పంచాయతీలే ముద్దు అని గ్రామాలను మున్సిపాలిటీగా మారిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని వారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి గ్రామపంచాయతీలుగానే కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాటీ జగన్మోహన్ రెడ్డి గరుగు రాజు ముదిరాజ్,న్యాలాట లక్ష్మణ్, షాబాద్ ప్రవీణ్, సదానందం గౌడ్, షాబాద్ మాణిక్యం, జి శంకరయ్య, కటికే శివ,తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 2025 డైరీ ఆవిష్కరణ

### - ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



**ఎల్ బి నగర్, జనవరి 06(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2025 డైరీని సోమవారం తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్స్ సౌకర్యం లేదని రేషన్ కార్డు, ఆసరా పెన్షన్ మంజూరు చేయించాలని, రిటైర్డ్ ఉద్యోగి భార్యభర్తలకు ఇప్పటి సూపర్ డీలక్స్ బస్ లో మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉన్నదని, సూపర్ లక్సరీ బస్ లలో కూడా ఉచిత ప్రయాణం చేసే విధంగా అనుమతించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 35 వేల మంది వరకు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, ఎప్పుడైనా హైదరాబాద్ లో మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నా సొంత భవనం లేదని, హైదరాబాద్ లో 1000 గజాల స్థలం మరియు భవనం నిర్మించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కోటయ్య , ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి యూనియన్ నాయకులు యాదగిరి , ఎన్ఆర్ స్వామి, రామచంద్ర గౌడ్, వీరాస్వామి, నరసింహ, సుబ్బా రావు, సత్యం, యూసఫ్, హుస్సేన్,కృష్ణ, మొయినుద్దీన్, ఆఫ్సర్, సిద్ధిక్, సత్యం, బి జె యం రెడ్డి, కెపి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడీఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

### పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

### ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

# రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3,35,27,925

### వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18-19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఅ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసున్న ఓటర్లు - 5,45,026, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ ఓటర్లు - 2,22,091, ఎన్ఆర్ఐ ఓటర్లు - 3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు - 5,26,993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.




## అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు)

# రాష్ట్ర అధ్యక్షులుగా తుడుం అనిల్ కుమార్

### ప్రధాన కార్యదర్శిగా రాయబండి పాండురంగా చారి - 21మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో జనవరి 5వ తేదీన కామ్రేడ్స్ తుడుం అనిల్ కుమార్, సుంచు జగదీశ్వర్, యం శ్రీనువాసరావు, సదానందం, జి.శివాని గారల అధ్యక్షతన జరిగింది.

ఈ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నూతన రాష్ట్ర కమిటీని 21 మందితో మరో 5ని కో ఆప్షన్ చేసుకోవటం కోసం ప్రతిపాదనలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్ర ప్రతాప్, అధ్యక్షులుగా తుడుం అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాయబండి పాండురంగాచారి, ఉపాధ్యక్షులుగా సుంచు జగదీశ్వర్, మాలోతు జబ్బార్ నాయక్, సహయ కార్యదర్శులుగా కంచ వెంకన్న, యం యస్ రావు కోశాధికారిగా, కర్ర దానయ్య గార్లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎఐసిటియు నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాయబండి పాండురంగాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక లోకంలో కి తీసుకొని వెళ్ళి సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గంను సంఘటితం చేయాల్సిన కర్తవ్యంతో నూతన రాష్ట్ర కమిటీ పూనుకొంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం రంగంలో పరిశ్రమలు స్థాపించాలని నిరుద్యోగులకుఉద్యోగం ఉపాధి కలిపించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం జనరల్ బాడీ సమావేశం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరణ కోసం, నరేంద్ర మోడీ పాలన లో తెస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏకగ్రీవంగా సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం లో నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు యండి మాషూక్, సిరి బొమ్మల భాస్కర్, బి. యాదగిరి, యార్లగడ్డ రాంబాబు, మంద భద్రయ్య, కూతురు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారులో ఇద్దరు సజీవదహనం

### ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు : దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి

**హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవదహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు



సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.






**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 06:**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF) రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న జంగిటి కైలాసంను అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి.

# బీసీలకు దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### - బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 06:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన కాలమాణిని అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సోమవారం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వారు మట్లాడుతూ



ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం నియోజకవర్గం అధ్యక్షురాలు సందెనబోయిన జయమ్మ,రజక సంఘం పట్టణ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జానపాటి రవి, బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి,రజక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, బీసీ యూవజన సంఘం జిల్లా కార్యదర్శి పోలగాని శంకర్ గౌడ్, బీసీ యువజన నాయకులు దోనేటి అశోక్ ముదిరాజ్,నక్క నాగరాజు, శ్రీనివాస్, రవి, లక్షణ్, సందీప్, రాంబాబు, రాము తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**తొర్రూర్ డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి:06:**
పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారి, భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా)సంవత్సరానికి 12 వేల రూపాయల లాంటి పథకాలను జనవరి 26 నుండి ప్రారంభిస్తామని చెప్పిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కూడా ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఇలాంటి ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ఎవరు ప్రవేశపెట్టలేరని, ప్రజాపాలనలో పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, నాయకులు తోటకూరి శ్రీనివాస్, అనపురం శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, వేణు, దాసరి శ్రీనివాస్, సతీష్, దుంపల శ్యామ్, నెహ్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన తొర్రూర్ సిఐ అరెస్టు

**తొర్రూర్ డివిజన్, జనవరి 06(వార్త వేదిక సూర్య):** రేషన్ బియ్యం పాత కేసులలో తొర్రూరు సిఐ డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కర్రీ జగదీష్ అవినీతి ఆరోపణలతో ఏసీబీకి చిక్కారు. ధంతాలపల్లి మండలంలో అక్టోబర్ 2న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని ఎఫ్ఐఆర్ బుక్ చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన లారీని విడిచిపెట్టేందుకు సీఐ జగదీష్, బియ్యం వ్యాపారితో మొత్తం 5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారి రెండు లక్షలు అందజేయగా, మిగతా రెండు లక్షల కోసం సీఐ మరోసారి డిమాండ్ చేశారు.




దీంతో విసుగు చెందిన బియ్యం వ్యాపారి తన వద్ద ఉన్న ఫోన్ రికార్డింగ్ ఆధారంగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో సీఐ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సీఐ జగదీష్ అవినీతి ఆరోపణలు నిర్ధారించుకున్న ఏసీబీ అధికారులు సిఐపై కేసు నమోదు చేసి, వరంగల్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు.

# ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలి : కలెక్టర్ ఎం.హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** ఆయిల్ పామ్ పంటను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు పిలుపునిచ్చారు. భారత దేశంలో వంటనూనెల ఉత్పత్తి దాదాపు 11 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండగా వినియోగం సుమారు 23-25 మిలియన్ టన్నులు గ ఉన్నది. దేశంలో వంటనూనెల లోటును సుమారు 70 నుండి 80 వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించి దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటున్నాము. ఈ మొత్తం దిగుమతుల్లో పామాయిల్ వాటా 67 శాతంగా ఉంది.వంట నూనెల కొరత అధిగమించేందుకు మరియు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది

రాష్ట్ర ప్రభుత్వ0, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహించడానికి సబ్సిడీపై మొక్కలు, ఎరువులు, డ్రిప్ ను అందిస్తున్నది.

అంతే కాకుండా గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాకా మంత్రి వర్యుల చొరవ తో కేంద్ర ప్రభుత్వం పామ్ ఆయిల్ దిగుమతులపై దిగుమతి సుంకం పెంచడం తో ఆయిల్ పామ్ గెలల ధర పెరిగింది. టన్ను గెలల ధర ఆగస్టు లో రూ.14392/- ఉండగా డిసెంబర్ నెల నాటికి రూ.20506/- పెరిగింది.

### ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు

ఆయిల్ పామ్ పంటకు తెగుళ్లు, చీడపురుగుల ప్రభావం తక్కువగా ఉంటుంది. కోతులు మరియు అడవి పందుల బెడద ఉండదు . మొక్కలు నాటిన తర్వాత నాలుగవ ఏడాది నుండి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చు. కాపు వచ్చే వరకు మొదటి మూడేళ్లలో పత్తి, మిరప, మొక్కజొన్నమరియు కూరగాయ పంటలు మొదలైనవి అంతర పంటలుగా సాగు చేస్తూ ఆదాయం పొందవచ్చు రవాణా, మార్కెటింగ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు కేటాయించిన కంపెనీ ద్వారా కల్పించడం జరుగుతుంది. ఒక ఎకరానికి సుమారు 10 నుండి 12 ట న్నుల దిగుబడి వస్తుంది . దీని ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి సుమారు రూ.1,20,000/- నుండి రూ.1,50,000/- వరకు నికర ఆదాయం పొందవచ్చు



ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించుట కొరకు ఎకరానికి రూ.50,918/- వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్, మొదటి నాలుగు సంవత్సరాల పాటు తోటల యాజమాన్యం మరియు అంతరపంటల సాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుంది.

వివరాలు:

ఎకరానికి గరిష్ట సహాయం (in Rs.)1వ సంవత్సరం

మొక్కలు కొరకు 11600

తోటల నిర్వహణ & అంతర పంటల సాగు కొరకు 4200

బిందు సేద్య పరికరాల ఏర్పాటు కొరకు 22518

1వ సంవత్సరం మొత్తం = 38318

2వ సంవత్సరం: తోటల నిర్వహణ&అంతర పంటల సాగు కొరకు 4200

3వ సంవత్సరం: తోటల నిర్వహణ&అంతర పంటల సాగు కొరకు 4200

4.వ సంవత్సరం: తోటల నిర్వహణ & అంతర పంటల సాగు కొరకు 4200

నాలుగు సంవత్సరాల మొత్తం = 50918

ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతు లకు బిందుసేద్య పరికరాలను 100% రాయితీ చిన్న, సన్న కారు మరియు బిసిలకు 90% రాయితీ మరియు ఇతర రైతులకు 80% రాయితి ఇస్తున్నారు. 5 హెక్టార్ల వరకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తుంది.

రైతు లు ఎన్ని ఎకరాలలో అయినా ఆయిల్ పామ్ పంటను సాగు చేసే వేసులుబాటు ఉంది. అయితే డ్రిప్ కు మాత్రం 12.5 ఏకరాలకి మాత్రమే రాయితీ ఉంటుంది.

### జిల్లాలో ఆయిల్ పామ్ సాగు వివరాలు

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు జిల్లా యంత్రాంగం తగు చర్యలు చేపడుతున్నది. రైతులకు సాగుపై ఆసక్తి కలిగించేందుకు ఉద్యాన శాఖ అధికారులు మరియు జిల్లాకు కేటాయించిన కంపెనీ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో 3500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సాగు లక్ష్యం 2500 ఎకరాలు కాగా ఇప్పటివరకు 754 ఎకరాలలో మొక్కలు నాటడం పూర్తీ అయినది.

కావున భూమి, నీటి వసతి, కరెంట్ సదుపాయం కలిగిన ప్రతి రైతు ఆయిల్ పామ్ ను సాగు చేసుకోడానికి ముందుకు వచ్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చు కొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవచ్చు అన్నారు.

# రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.

సోమవారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించిన సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ

రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల




సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ రూ.15,000/-లు కాదని రూ.12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు.

రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15,000/-లు అందించాలన్నారు. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వంగపల్లి సాయిలు, కొల్లూరు శ్రీహరి, నాయకులు గాజుల శ్రీనివాస్, చీరాల ఉపేందర్, మొగిలి పాక నరసింహ, పేరబోయిన పద్మనాభం, బండి నరసింహా, వడ్డెబోయిన యాదయ్య, బొట్ల ఐలయ్య, పుల్లె మల్లయ్య, బొట్ల మంగపతి పల్లపు ఈదులు, బొట్ల కృష్ణ, మల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించాలి

### అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం

**రామన్నపేట: జనవరి 6(వార్తా వేదిక సూర్య):** ఆదాని గ్రూప్ అంబూజా సిమెంట్ పరిశ్రమ రద్దు చేసినట్లు ప్రకటించాలని రామన్నపేట అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కొ-కన్వీనర్ ఎండీ రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టిడిపి మండల నాయకుడు ఫజల్ బేగ్ మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయం



సేకరణ పెడితే ఏకపక్షంగా ప్రజలంతా వ్యతిరేకించి రెండు నెలలు గడిచిన ఇప్పటికి ఎలాంటి వైఖరి ప్రభుత్వ అధికారుల నుండి రాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి అనుమతి లేకున్నా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్న యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని అడ్డుకున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. పరిశ్రమను గుట్టుచప్పుడుగా పెట్టాలని ప్రయత్నం చేస్తే మరో లగచర్ల లాగా మహా ప్రజా పోరాటం తప్పదని అన్నారు.వెంటనే పరిశ్రమ రద్దును పబ్లిక్ డొమైన్ లో పెట్టి బహిర్గతపరచాలని అన్నారు. కొమ్మాయిగూడెం వెళ్లే దారిలో ప్రతిపాదించిన నూతన కోర్టును కూడా మార్చేందుకు ప్రయత్నం జరుగుతుందని దాని మూలంగా ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమిలోనే కోర్టు నిర్మాణం జరగాలని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన వినతి పత్రానికి జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ పరిశ్రమపై కాలుష్య నియంత్రణ మండలి నుండి నివేదిక రాగానే బహిర్గత పరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం,కాంగ్రెస్,బిజెపి, సిపిఐ, టిడిపి మండల నాయకులు బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** జిల్లా న్యాయసేవ అదికార సంస్థ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అద్వర్యములొ జిల్లా సమాఖ్య కార్యాలయం నందు ఏర్పాటు చేయనైనది. ఇట్టి కార్యక్రమమునకు శ్రీమతి వి.మాదవీలత, సీని యర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ ముఖ్య అతిదిగా హాజరు అయినారు. అందరికి సమాన న్యాయము, సమాన అవకాశములు, ఉచితంగా న్యాయ సలహాలు , స్త్రీలందరికి , వికలాంగులకు , పారిశ్రామిక కార్మికులు, ఆర్థిక స్థోమత లేని వారు ఏ విదముగా న్యాయ సలహా పొందాలి అనే విషయముల పై అవగాహాన కల్పించారు. పేదరిక నిర్మూలన గురించి కల వివిద




పదకాలు , ప్రజలకు పని కల్పించుట, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, రోజ్ గార్ యోజన మరియు ఇతర సామాజిక భద్రతా పదకములపై అవగాహన కల్పించినారు. మహిళలు పని ప్రదేశములలో లైంగిక వేదింపులపై ఏవిదముగా స్పందించాలి , ఎక్కడ పిర్యాదు చెయ్యాలి అనే అంశముపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమములొ శ్రీ టి. నాగిరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారి గారు , శ్రీనివాస్ అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారి. రేణుక జిల్లా సమాఖ్య అద్యక్షురాలు , డి.పి.యం లు ఏ.పి.యం.లు , మండల మహిళా సమాఖ్య అధ్యక్ష ,కార్యదర్శి లు హాజరు అయినారు.

# లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రామన్నపేట,జనవరి 6 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈర్లపల్లి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా గౌరవ మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేశామని, సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మండలంలోని ప్రతి మాదిగ బిడ్డ ఇప్పటినుండే సన్నద్ధం కావాలని కోరారు. ఈనెల 11న ఎమ్మార్పీఎస్, మాదిగ కళామండలి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు, ఉద్యమ అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల ఇన్చార్జి నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ (దుబ్బాక) గట్టు యాదయ్య మాదిగ, కందాల దేవేందర్ మాదిగ, వంగాల మారయ్య మాదిగ, మండల కన్వీనర్ నకిరేకంటి సతీష్ మాదిగ, బొడ్డు రాములు మాదిగ, చిన్నలచ్చి సైదులు మాదిగ, నల్ల రమేష్ మాదిగ, బి నరసింహ తదితరులు పాల్గొన్నారు.






# రైతు భరోసా 15000 ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**వలిగొండ, (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు రైతు భరోసా 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం వలిగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి నల్లగొండ వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు భరోసా 15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తామని అనడం సరైనది కాదని వారన్నారు అధికారం కోసం లేనిపోని హామీలు ఇచ్చి ఇప్పుడు మాట మార్చి 12000 ఇస్తానని రైతులను మోసం చేసినట్లేనని వారన్నారుఇంకా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కూడా వారుడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వలిగొండ సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు డేగల పాండు యాదవ్ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి కొండూరు వెంకయ్య ప్రభాకర్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి మద్దెల మంజుల ఆశయ పెద్దులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడుగా దేవరకొండ నర్సింహ చారి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** శిథిల అవస్థలో ఉన్న దేవాల యాల పునర్నిర్మాణం, ఆధ్యాత్మిక భక్తి భావన ప్రజల్లో పెంపొదించే దిశగా ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్ర సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు యామన్ సింగ్ చైర్మెన్ యాదగిరి ల చేతులమీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గా దేవరకొండ నర్సింహ చారి ని నియమిస్తూ ఉత్తర్వులు అందచేశారు. రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేవలం భక్తి భావన తో ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా



సనాతన ధర్మం పట్ల గౌరవం ఆసక్తి మెరుగు పరిచే విధంగా కమిటీ కృషి చేయాలని కోరారు. జిల్లాలో పూర్తి కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాల్సిందిగా ప్రతి హిందువు ప్రతి నిత్యం దేవాలయ దర్శనం చేసేలా భగవంతుని దర్శనం ద్వారానే సర్వం సాధించగలమనే విశ్వాసం ధర్మ పరిరక్షణ కు కట్టుబడి ఉండాలని అన్నారు.

నాపై నమ్మకంతో నన్ను నియమించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్ర కమిటీ మరియు జిల్లాలో ఉన్న అన్ని రాజకీయ పక్షాల ముఖ్య నాయకుల పత్రిక ప్రముఖుల సహకారంతో హిందు ఆలయాల పరిరక్షణ సమితి ఆశయం నెరవేరుస్తామని జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి తెలిపారు.

# రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**రామన్నపేట, జనవరి 6 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ రైతుబంధు పథకం కింద ఇచ్చే పెట్టుబడి సాయం ఏటా ఎకరానికి 15000 వేలు ఇస్తామని ఆశలు పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు 12000 వేలు ఇస్తామని దగా చేస్తుందని కాంగ్రెస్ సర్కార్ రైతుల ఆశలను అడియాసలు చేసిందని ధ్వజమెత్తడం జరిగింది రైతు భరోసాను రైతు గుండె కోతగా మార్చారు. రైతులు పండించిన పది రకాల పంటలకు మరియు అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని ఇప్పుడు చెప్పి రైతులను మోసం చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి ఇది పరాకాష్ట అని తెలపడం జరిగింది భూమి కలిగిన రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి ఈ విషయాన్ని క్యాబినెట్లో ప్రస్తావించకుండా కౌలు రైతులను మోసం చేయడం జరుగుతుంది వానాకాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసా తో సహా యాసంగికి కలిపి 15 వేల రూపాయలు ఇవ్వాలి రైతులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఇది వంచన ప్రభుత్వమని విమర్శించారు.



# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ గంగాధర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3,మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమలు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.








## విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఎస్ఐ యాదయ్య

**చౌటుప్పల్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య తెలిపారు.

చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్ లో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించారు. మైనర్లు బైక్ రైడ్ చేయవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను విధిగా పాటించాలని, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదన్నారు. విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు మీతో కేక్ కట్ చేయిస్తారు, మీకు నూతన వస్త్రాలు తెస్తారు. మీరు మీ డాడీ కి మీ బర్త్ డే గిఫ్ట్ గా హెల్మెట్ కొని ఇవ్వాలని చెప్పారు. అలాగే కార్లో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వై రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ డి జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేష్, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గ ప్రగతి ప్రధాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు మధ్య నుండి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులను సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బొడిగె అరుణ



బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, నాయకులు ముత్యాల భుపాల్ రెడ్డి, హన్మంతరెడ్డి, గోషిక రవి, నరసింహ, చెరుకు లింగస్వామి, చిలువేరు శ్రీశైలం, గుర్రం వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటి ఎన్నిక

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** నార్కట్పల్లి మండలంలోని తొండల వాయి, జువ్వి గూడెం గ్రామ పంచాయతీలలో నూతన సంవత్సరం సందర్భంగా ఆటో యూనియన్ నూతన కమిటి ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు చింత చిరంజీవి, ఉపాధ్యక్షులు శిరస్సు స్వామి, ప్రధాన కార్యదర్శి ,చింతకృష్ణ,కార్యదర్శి మేకల అంజయ్య, కోశాధికారి,



చింత .ఇస్తారి,సలహా కార్యదర్శి, చింత .సైదులు పాల్,నెంబర్స్ రెడ్డిపల్లి నరసింహ, చింత రవి, వరికుప్పల శ్రీనివాస్, బింగి జానీ, నక్క స్వామి, శిరస్సు వెంకన్న,బి. వీరాంజనేయులు, చింత. మహేష్, చింత రవి,చింత ప్రకాష్, చింత మహేష్, నక్క నాగయ్యమేడి రాకేష్, బెల్లి.మహేష్,ఆవుశెట్టి, నరేష్. కోనేటి వెంకన్న,అప్రా బోయిన ఆంజనేయులు,చింత శంకర్,వరికుప్పల బిక్షం, వరికుప్పల వెంకన్న, చొప్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ
## కొలుముంతల పహాడ్ ఎన్నిక

**దేవరకొండ, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో కోలు ముంతలపాడు గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల యాదయ్య మాదిగ, ఉపాధ్యక్షులు వస్కుల శ్రీనయ్య మాదిగ, కార్యదర్శి మారుపాక సురేష్ మాదిగ, సహాయ కార్యదర్శి వస్కుల యాదయ్య మాదిగ, కోశాధికారి వస్కుల సుధాకర్






మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, మండల కార్యదర్శి పంది అనిల్ మాదిగ, మండల సహాయ కార్యదర్శి కూర సాలయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు వస్కుల లక్ష్మణ్ మాదిగ, కార్యవర్గ సభ్యులు: నాని మాదిగ,శివ మాదిగ,శేఖర్ మాదిగ,రాకేష్ మాదిగ,చంద్రయ్య మాదిగ, దాసయ్య మాదిగ, మల్లేష్ మాదిగ, కొండల్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ అదేవిధంగా గుమ్మడవెల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నౌస్ మహేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల వెంకటయ్య మాదిగ కార్యదర్శిగా నౌస్ యాదయ్య మాదిగ సహాయ కార్యదర్శి మాతంగి యాదాద్రి మాదిగ కోశాధికారి జింకల లింగ స్వామి మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రాజు



**చౌటుప్పల్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్లో ఉన్న గాంధీ పార్కు సుందరీకరణ పనులను సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పరిశీలించారు. గాంధీ పార్కును సుందరీకరణ చేయడం కోసం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంచి ఆహ్లాద కరమైనటు వంటి వాతావరణాన్ని తలపించే విధంగా సాయంత్రం వేళల్లో పట్టణ ప్రజలు సేద తీరేందుకు అనుగుణంగా పచ్చని పైరు మొక్కలను పెంచడం, పార్కుని సుందరీకరణగా తీర్చేదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, తాడూరి పరమేష్, గాంధీ విగ్రహాల కన్వీనర్ ప్రభాకర్ రావు, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు, గాంధీ గ్లోబల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామకూర రాజయ్య

**చౌటుప్పల్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామానికి చెందిన సామకూర రాజయ్య ను నియమిస్తూ ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి చేతుల మీదుగా సోమవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామకూర రాజయ్య మాట్లాడుతూ తనను యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించిన ఐఎన్ టియూసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, జాతీయ కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుడిగు జీవన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్టీయూసీ సంఘం బలోపేతం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని సామకూర రాజయ్య తెలిపారు. అదేవిధంగా బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షునిగా మండలంలోని జై కేసారం గ్రామానికి చెందిన కంచర్ల జంగయ్యను నియమిస్తూ



డాక్టర్ సంజీవరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మునుగోడు నియోజక వర్గం అధ్యక్షులు ఎస్ కె బడేసాబ్, ఐఎన్ టియూసి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు
# 5% రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి

**తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్**




**చౌటుప్పల్,జనవరి 6(వార్తా వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల్లో 5% రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి. సూచిక: 01) AICC జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేజీ నంబర్ 8లో అంశం 8 స్థానిక సంస్థల వికలాంగులకు ప్రాతినిధ్యం హామీ 02) ఛత్తీస్గడ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో సవరణ చట్టం 20 ఆఫ్ 2019 రాజస్థాన్, 4 ఆఫ్ 2021. పై విషయం సూచిక 1, 2 ప్రకారం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిత్యం కల్పించుటకు సంపూర్ణ సమ్మతి కలిగి ఉన్నందున జాతీయ వికలాంగుల సమాజం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నది. అదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్లను కల్పించాలని వికలాంగుల సంఘాలన్నీ కోరుతున్నాయి మీరు ఇతర బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్న రిజర్వేషన్ ప్రకారం వికలాంగులకు 5% కోటా ఇస్తే 12000 పైగా వికలాంగులకు రాజకీయ సాధికారత కల్పించి, మీ నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది కావున వెంటనే చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల్లో అన్ని హోదాల్లో పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్లు మేయర్లు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లుగా అన్నింట్లో 5% ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం..

# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**టిఆర్ఎస్, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్!! అప్పుల రాష్ట్రంగా తెలంగాణ!!**

**బిజేపి గుండాల మాజీ ప్రధాన కార్యదర్శి గూడ నారాయణ గౌడ్**



**గుండాల, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ రాష్ట్రంలో భార తీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కేంద్రంలో భాం తీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో బివిష్ ప్రభుత్వం కూడా అధికారంలో ఉంటే అభివృద్ధి సాధ్యమ వుతుందని బిజేపి గుండాల మాజీ ప్రధాన కార్యదర్శి గూడ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ టీఆర్ఎ పార్టీ మ్యాచ్ ఫిలింగ్ చేసుకున్నాయని ఆరోపించారు. బోచులో దాచుకో అనే విధంగా ఈ రెండు ప్రభుత్వాలు ఈ రెండు పార్టీలు ఈ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా దివాలా తీశాయని ఆరోపిం చారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పది సంవత్సరాలు ఏ రాష్ట్రాన్ని పరిపాలించన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసినట్లు ఇటీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అశాస్పదంగా ఉందని టిఆర్ఎస్ పార్టీ అప్పు 2. చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంవత్సర కాలంలో 50వేల కోట్లు అప్పు చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో అప్పులు వేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపుతున్నారని ఆయన ఆవేదన సృష్టం చేశారు. ఈ రెండు పార్టీలు ఈ రాష్ట్రంలో అక్రష్ లేకుంగా చేస్తే తప్పు అభివృద్ధి సాధ్యంకాదని అన్నారు కేంద్రంలో బిజేపీ ఉన్నప్పుడు 1. ఈ రాష్ట్రంలో కూడా బీటివి ప్రభుత్వం తీసుకురావాల్సిన అవశ్యకత ఈ రాష్ట్ర ప్రజలపై ఎంతైనా ఉందని అన్నారు. ఇతర రాష్టాలు వివిధంగా నరేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చెందుతున్నాయో అదే కోవాలో తెలంగాణ కూడా అభివృద్ధి చెందుతుందని కేంద్రంలో భారతీయ శాసతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి ప్రధాన కారణం ఎన్నికల ముందు ఎలాంటి తప్పుడు హామీలు ఇవ్వకుండా ఉన్నది ఉన్నట్లు అభివృద్ధి చేయడం వల్లనే ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం కట్టబెట్టిన సంగతి గుర్తు చేశారు. ఎన్నికల ముందు చేతకాని హామీలు ఇప్పడం తర్వాత చేతులు దులుపుకోవడం టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు దీనచర్యగా మారుతున్నా యని ఆయన ఆరోపించారు, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హామీలు ఇవ్వకపోయినా అభివృద్ధి చేసి చూపిస్తుందని 2047 సంవ త్సరం వాటికి ప్రపంచ దేశాలలో భారత దేశం అభివృద్ధి చెందిన చెందిన దేశంగా మొదటి స్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ వికశక్తి భారత్ పేరుతో నా ముందుకు సాగుతున్నారని ఆ లక్ష్యంతో నరేంద్ర మోడీ ఈ దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్నారనిరు. కేంద్రంలో 'గత పది సంవత్సరాల నుంచి సంక్షేమ వధణాలు అభివృద్ధి పనులు అమలవుతున్నాయని గతంలో ప్రభుత్వాలు ప్రవేశ పెట్టని సంక్షేమ పథరాలులో విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. పీఏల కిసాన్ పథకం వేల నుంచి 10 వేలు పెంచడం విశ్వకర్మ యోజన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ముద్ర యోజన పథకాలతో తదున ఒకటి గుణాలు అలరించడం ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం వందే భారత్ రైళ్లు, పీఎం ఫసల్ బీమా యోజన పీఎం ఆవాజ్ యోజన, కౌశల్ వికాస్ యోజన సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, సమగ్ర శిక్ష పిఎం ఉజ్వల యోజన, జీవన్ జ్యోతి బీమా. తోపాటు, 4 సంవత్సరంలో కొత్తగా గ్రామీణ ప్రాంతాలలో గృహాలకు సోలార్ విద్యుత్తును అందించేందుకు మాధ్య ఘర్ మంత్ బిజిలి యోజన అమోదించిందని ఆయన్ తెలిపారు. ఈ విధంగా మొత్తం 740 సంక్షేమ కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తుందని వాటిని ఈ రాష్ట్ర ప్రజలకు అందకుండా గీత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను నిరీ నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదనే వ్యక్తం చేశారు, వీటితోపాటు అనేద పథకాలను ఎన్నికల ముందు హామీ ఇవ్వకపోయినా చేసి చూపిస్తున్న ఘనత ప్రధాని సరేంద్ర మోడీకి దబ్బిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో రెండు లక్షల రూపా రుణమాఫీ రైతు భరోసా పథకం కింద 7500 చెల్లిస్తామని మాయమాటలతో మోసకారి ముఖ్యమంత్రి రైతు భరోసాను ఇచ్చిన మాటను తుంగలో తొక్కి ఎకరాకు 11 వేలు చెల్లిస్తామని చెప్పడం. సిగ్గుచేటని అన్నారు. ఈ విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా రైతులకు చేయలేదని, ఉచిత ఆరు గ్యారెంటీ పధరాలు 60 అబద్దాల కింద ఈ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచుతుందని రాయన తీవ్రస్థాయిలో నుండి పడ్డారు. వృద్ధులకు విదలాంగులకు, వితంతువులకు చేయూత పథకం ద్వారా పెన్షన్లను రెట్టింపు చేస్తామని అప్పటికి అన్నారు. కాంగ్రెస్ గత ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని చేతగాని హామీలు ఇవ్వడం అధికారంలోకి రావడం ఆ తర్వాత ప్రజలను ఇబ్బంది పెట్టడం టిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలకు పెట్టను పేరుగా మాయ ప్రభుత్వాలుగా ఈ రాష్ట్ర ఇప్పటికి గుర్తించాకని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వినిపి ప్రభుత్వం తీసుకురావడానికి తీసుకురావా ప్రజలు కంకణం కట్టుకున్నారని. అంతేకాక భారతీయ జనతా పార్టీ గ్రాము గ్రామాన ఇప్పటికే బూత్ కమిటీల పేరుతో పూర్తిస్థాయిలో బలోపేతం చేయడం జరిగిందని కాబోయే బీజేపీ సంస్థగత ఎన్నికల తర్వాత మండల స్థాయి రాష్ట్ర స్థాయి ఎన్నికలు నిర్వహించి రాష్ట్రంలో వికాసిని తిరుగులేని శక్తిగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్, మాయమాటల ప్రభుత్వాన్ని గ్రామాలలో రైతులు తిరుగుబాటు చేస్తున్నారని స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రె పార్టీకి అర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి బీజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు ఇప్పటికి సిద్ధంగా తయారయ్యారని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలకు శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన జోషు చెప్పారు.

## టియుటిఎఫ్ మేడ్చల్ జిల్లా
## నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**సికింద్రాబాద్,వార్తవేదిక సూర్య జనవరి 06:** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం అద్వరయంలో సోమవారం బోయిన్పల్లిలోని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకురి మల్లారెడ్డి చేతుల మీదగా మేడ్చల్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు, ఉప్పల్ మండల అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి బి.సతీష్, శామీర్ పేట నాయకురాలు పి.మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి మేకల మహేష్ తదితరులున్నారు.









## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి .. నల్లగొండ పట్టణ 8వ వార్డుకు చెందిన మన్నెరాములు మరణించడంతో వారి నివాసంలో సోమవారం భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని గణేష్, మెరుగు గోపి.. స్థానిక నాయకులు.. ఉపేందర్ యాదవ్,రాంరెడ్డి, జక్కలి మల్లేష్, కన్నెబోయిన సతీష్, నరేందర్ తదితరులు వెంట ఉన్నారు.

## యువతితో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమదు

**దేవరకొండ జనవరి 6 న్యూస్(వార్తా వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి పట్టణంలో రెండు రోజుల క్రితం యువతి ఓ వ్యక్తిని దేహశుద్ధి చేసిన వీడియో వైరల్ గా మారింది. హైదరాబాదు రోడ్డులోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఇడ్లీ బండి నిర్వహిస్తున్న నిర్వాహకులు తమ పనిలో తాముండగా ఓ వ్యక్తి మహిళలను ఫోన్ నెంబర్లు అడుగుతూ దుర్భాషలు ఆడుతూ అసభ్యంగా ప్రవర్తించడంతో సహనం కోల్పోయిన సదరు యువతి ఆ వ్యక్తిని కాలర్ పట్టుకొని దేహశుద్ధి చేసింది .ఈ వీడియోను కొంతమంది వాట్సఅప్ గ్రూపులలో షేర్ చేయడంతో వైరల్ గా మారింది. తప్పు చేసిన వ్యక్తిని పట్టుకొని తాట తీయడంతో నేటిజెన్లు ఆ అమ్మాయి సాహసానికి అభినందనలు తెలి పారు. ఈ విషయమై సోమవారం కొండమల్లేపల్లి ఎస్సైని వివరణ కోరగా యువతి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్టు ఎస్సై ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు.



## సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు



సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ మేడ్చల్ జిల్లా కాల సూచిక (క్యాలెండర్) రాష్ట్ర ధైనందిని (డైరీ) ఆవిష్కరణ చామకూర మల్లా రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ కార్మిక శాఖామాత్యులు, రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నల్గొండ, ఖమ్మం,వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు, ఉప్పల్ మండల అధ్యక్షులు గణేష్,ప్రధాన కార్యదర్శి బి.సతీష్, శామీర్ పేట నాయకురాలు పి.మంజుల,మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# సిరి ఇన్‌ఫ్రా డెవలపర్స్‌పై చర్య తీసుకోండి

## న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు - డిటిసిపి మార్గదర్శకాల ఉల్లంఘన

- నిబంధనలకు విరుద్ధంగా మార్ట్ గేజ్ ఫ్లాట్లు రిలీజ్
- లక్షల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన సంస్థ
- 20లోపు నివేదిక అందజేయండి : మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశం

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
డిటిసీపీ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఇళ్ల నిర్మాణం చేపట్టాక మోసం చేసిన సిరి ఇన్ ఫ్రా డెవలపర్స్ పై చర్య తీసుకోవాలంటూ నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని పానగల్ బైపాస్ లో శివం కాలనీ గేటెడ్ కమ్యూనిటీ వాసులు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడకు చెందిన మాశెట్టి శివ, నీలా రవికుమార్, ఇతర భాగస్వాములతో కలిసి తక్కువ రేట్ కు ఇళ్ల నిర్మాణం చేయించి ఇస్తామని, డిటిసిపి నిబంధనల ప్రకారం త్రాగునీరు, స్ట్రీట్ లైట్లు, పార్కులు, రోడ్ల నిర్మాణం, వాచ్ మెన్ సౌకర్యం కల్పిస్తామని హామినిచ్చి.. ప్లాట్లు అమ్ముకొని గేటెడ్ కమ్యూనిటీలో సౌకర్యాల గురించి స్పందించడం లేదని శివం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అందమైన రంగుల బ్రోచర్లు ముద్రించి కస్టమర్లను ఆకర్షించిన సిరి ఇన్ ఫ్రా ప్రతినిధుల మాటలు నమ్మి అందులో ఫ్లాట్లు కొని మోస పోయామని, స్వంత ఇంటి కల నెరవేరుతుందని ఆశపడ్డ చాలామందికి ఇంటి నిర్మాణాలు సుధీర్ఘకాలంగా పెండింగ్ లో ఉంచడంతో పాటు బ్రోచర్‌లో చెప్పినట్లు డి టి సి పి మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని బాధితులు తెలిపారు. సౌకర్యాలు కల్పించాలని అడిగితే సంస్థ ప్రతినిధులు



ఎవరూ స్పందించడంలేదని వాపోయారు. దీంతో కొంతమంది లక్షల రూపాయలు వెచ్చించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినా అందులో నివాసం ఉండలేక.. తిరిగి అద్దె ఇళ్లలోనే కిరాయిలు కడుతూ నివాసం ఉండాల్సిన దుస్తితి నెలకొందని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.. డి టి సి పి మార్గదర్శకాల అమలు చేయకుండా.. అధికారులను మేనేజ్ చేసి మార్ట్ గేజ్ చేసిన ఫ్లాట్లను కూడా విడుదల చేయించుకున్నారని భాదితులు ఆరోపిచారు.. DTCP మార్గదర్శకాల ప్రకారం పార్క్, క్రీడా స్థలం, వాటర్ ట్యాంక్ లేదా తాగునీటి అవసరాల కోసం భారీ సంప్ అయినా ఉండాలని, కానీ అటువంటివి ఎక్కడా సిరి ఇన్ ఫ్రా డెవలపర్స్ డెవలప్ చేసిన శివం కాలనీలో లేవని, పిచ్చి చెట్లు మొలిచిన ఓ ఖాళీ స్థలాలను చూపించి పార్క్ అని చెప్పుకుంటూ వస్తున్నారని, కనీసం రోడ్లు కూడా పూర్తి స్థాయిలో నిర్మాణం చేయలేదని బాధితులు కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు లో పేర్కొన్నారు.

సిరి ఇన్ ఫ్రా డెవలపర్స్ సంస్థ నల్గొండ మున్సిపల్ పరిధిలో గతంలోనూ గేటెడ్ కమ్యూనిటీ పేరుతో వెంచర్లు ఏర్పాటు చేశారని, కానీ అక్కడ కూడా ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్లాట్లు విక్రయించుకొని వెళ్లిపోయారని, అందమైన బ్రోచర్లలో, మాయమాటలతో కస్టమర్లను ఆకర్షించి.. ప్లాట్లు విక్రయించి.. అధికారులను మేనేజ్ చేసి మార్ట్ గేజ్ ప్లాట్లను విడుదల చేయించుకుంటున్న సిరి ఇన్ ఫ్రా డెవలపర్లపై చటరీత్యా చర్య తీసుకోవాలని, సంస్థ కార్యకలాపాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని శివం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు. బాధితుల నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత గేటెడ్ కమ్యూనిటీలో బాధితుల పేర్కొన్న అంశాలపై, తగిన నిబంధనలు పాటించ కుండానే మార్ట్ గేజ్ ప్లాట్ల రిలీజ్‌పై ఈ నెల 20వ తేదీలోపు పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి కంది భాస్కర్, కార్యదర్శులు నరసింహ్మ, శివరాం దీక్షిత్, సభ్యులు నవీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# లాటరీలో ఎంపికైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి : సీపీఎం

## దీక్షలు ప్రారంభించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి వెంటనే స్వాధీన పరచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో. పెద్ద గడియారం సెంటర్లో. 6 నుండి 10 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుంది. మొదటి రోజు ప్రారంభించడానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని దీక్షలో పాల్గొంటున్న వాళ్ళందరికి పూలమాలవేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పేసి మండలాల్లో పట్టణ ప్రాంతాల్లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపట్టి.. అర్హులైన పేదలకు ఇవ్వలేకపోయింది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న నిరుపేదలకు ఇవ్వకుండా. ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. ముఖ్యంగా నల్లగొండ పట్టణంలో ఐదో వార్డ్ లో 2017 సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. 552 నిర్మాణం చేపట్టి ఇంకా ఇంటి నిర్మాణానికి అయ్యే వ్యయం ఖర్చు సుమారు ఐదు లక్షలు. 552 ఇండ్లకు గాను 267 కోట్లు ఖర్చు చేసి. పేద ప్రజలకు ఇవ్వకుండా నిరుపయోగంగా ఉండడం వలన మందు బాబులకు అడ్డాగా మరియు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిన పరిస్థితి ఉన్నది 2023 సంవత్సరంలో 48వ వార్డులలో లాటరీ పద్ధతుల్లో లబ్ధిదారులు గుర్తించి ఇప్పటివరకు వాళ్లకు ఇల్లు




స్వాధీనం చేయకపోవడం చాలా దురదృష్టకరం ఇప్పటికైనా. స్థానిక ఎమ్మెల్యే మరియు రోడ్లు మరియుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు. మరియు అధికారులు స్పందించి. వెంటనే వారికి జనవరి 26 తారీకు వరకు స్వాధీనపరచాలని. మేము సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. డ బు ల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ వారికి. సిపిఎం పార్టీగా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు చేసే పోరాటాల్లో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఉద్దేశించి మాట్లాడారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ.. ఒక నెల రోజుల నుండి కలెక్టర్ గారికి మరియు ఎమ్మార్వో గారికి దరఖాస్తు రూపంలో తెలియజేయడం జరిగింది నల్లగొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎన్నికైన ల లబ్ధిదారులందరికీ వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో పంపించే వరకు అధికారులు చొరవ చేయాలని ఈనెల 26 వరకు వారికి స్వాధీనం పరచని యెడల ఫిబ్రవరి మొదటి వారంలో ప్రత్యేక కార్యక్రమంలోనికి వెళ్లి. లాటరీ ద్వారా ఎన్నికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను సమీకరించి వారితో గృహ ప్రవేశాలు చేయించడం కొరకు పోరాటం చేస్తామని తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాస్యం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పార్టీ టౌన్ కమిటీసభ్యులు. తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ ,కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి భూతం అరుణకుమారి, సీతా వెంకటయ్య, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎస్ కే లతీఫ్ ఎండి సుల్తాన్ రజిని విశాలాక్షి కల్లూరు లక్ష్మి వీ సులోచన ఫాతిమా బేగం పొట్ట బత్తిని పావని , రజని, సుల్తానా , నగిన , విజయలక్ష్మి సూరపల్లి మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి
- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 6 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పిఏ పల్లి మండల పరిధిలోని అంగడిపెట X రోడ్డులో గల మణికంఠ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు ఏర్పాటు చేసిన ఉమ్మడి పిఏ పల్లి మండల ముఖ్య కార్యకర్తల"సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో గ్రామాల సమస్యలపై సమీక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్యారెంటీలను అమలు చేసి దేశానికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో లక్షలాది మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటు న్నారని తెలిపారు. గృహ అవసరాలకు విద్యుత్ భారం పడకూడ




దనే సంకల్పంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 ఉచిత సిలిండర్ శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐదు లక్షలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీని పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం నామమాత్రంగా రుణమాఫీ చేసి రైతులను మోసం చేసిందని, రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు.

నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామని, గత ప్రభుత్వం సాగునీరు అందించే కాలువలను పట్టించుకోకపోవడంతో రైతులకు సరైన సమయంలో సాగునీరు అందలేదని, కాలువల మరమ్మతులకు ఏనాడు పట్టించుకోలేదని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, గడపగడపకు ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి, రాబోవు స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని, ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ జమున మాధవరెడ్డి,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అడేపూ సతీష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంసింగ్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు కాసిరెడ్డి జయంత్ రెడ్డి,ముచ్చర్ల శ్రీకాంత్, చంద్రా రెడ్డి, కొండమల్లేపల్లి PACs మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్, బాల కృష్ణ,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆట-పాట-మాటతో నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నలగొండ జిల్లా కలెక్టరేట్ ముందు 28వ రోజు కూడా సమ్మె కొనసాగింది సమ్మెలో భాగంగా ఆట పాట మాట తో దూం ధాం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని కానీ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమ్మె విరమించాలని ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరిస్తున్నారని ఇది ఎంత వరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్ శంకర్ ఆధ్వర్యంలో దీక్షకు మద్దతుగా భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు పూర్తిగా కస్తూర్బా పాఠశాలలో మండల విద్యావనుల కేంద్రాలలో విద్యాసంబంధ అనేక పనులు ఆగిపోయాయని తక్షణమే విద్యార్థుల యొక్క మేలుకోరి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు గౌరవ ముఖ్యమంత్రి గారు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏ పోరాటం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు రాష్ట్ర హైకోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని సమగ్ర శిక్షా ఉద్యోగులకు మొండి చేయి చూపుతున్నారని దానికన్నా ముందే సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని దాన్ని ఎందుకు రాష్ట్ర



ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవట్లేదని ప్రశ్నించారు. వెంటనే వీరి ఒక్క న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పాలడుగు పుష్పలత

, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న,దారం శ్రీనివాస్, ఇటికాల రమేష్, వసంత, సుజాత, మంగ నిరంజన్, చెరక వెంకటకృష్ణ,వేముల నాగయ్య,సుంకోజు భిక్షం, రాగిపని బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, నర్సింగోజు జానకి రాములు, అజీమ్ బాబా, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్,కారింగు జానయ్యా, జెల్ల చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## నూతన ఇరానీ టీ షాపును ప్రారంభించిన
# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
నకిరేకల్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రికి ఎదురుగా పాలెం గ్రామానికి చెందిన బోయపల్లి నరేష్ నూతనంగా ఏర్పాటుచేసిన ఇరానీ చాయ్ షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో
# ఇరుముడి మహోత్సవం...

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజు దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు శబరిమల వెళ్ళేందుకు ముందు అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు



నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ లు బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, పాల్గొని అయ్యప్ప స్వాములకు దండలు వేసి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్యామ్, కొలనుపాక రవికుమార్, కంజర శీను, బుర్రి కార్తీక్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, బండా శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జగిని వెంకన్న, వెంకట్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 6 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గ డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయి నుంచి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించిన సందర్భంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డిని హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు చందంపేట మాజీ ఎంపిపి గోవింద్ పాల్గొన్నారు.



## డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించడం సిపిఎం పార్టీ స్వాగతిస్తున్నది
### - జులకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెల్లడి

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా డిండి ఎత్తి పోతల పథకం డిపిఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన దొడ్డికొమురయ్య భావనంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిధి గా హాజరైయ్యారు. ఈ సందర్బంగా రంగారెడ్డి మాట్లాడుతూ డిండి ఎత్తి పోతల పథకం పూర్తి ఐతే జిల్లాలో మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల భూములు సష్య శ్యామలమవుతాయని అన్నారు. యుద్ధప్రాతిపాదికన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలన్నారు. మరియు జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణి చేయాలనీ డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణంలో మిగిలిన మంచినీళ్లు సౌకర్యం, మూరుగు కాలువలు, శనిటేషన్,




కరెంట్ ఇతర పనులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతీపదికన పూర్తి చేసి అర్హులైన లబ్ది దారులుకు పంపిణి చేయాలన్నారు.ఇండ్లు స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమి కొని స్థలాలు పంపిణి చేయాలన్నారు. ఎన్నకలలో ప్రజలకిచ్చిన వాగ్దానలైన మహిళ్లలకు 2500/- వ్యవసాయ కార్మికులకు 12000/-రూపాయలు ఇవ్వాలన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు పంపిణి చేయాలిన్నారు. ఋణమాఫీ కానీ రైతులు ఎన్ని రోజలు ఆగాలి అని ప్రశ్నించారు.ధరణి భూమాత గా మార్చిన సంవత్సరం దాటినా విధి, విధానాలు రాలేదని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో వున్నా రోడ్లు, కాలువలు,పూర్తి చేయాలిఅన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమం చేయన్నున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జులకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల విరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున,సయ్యద్ హాశం, కందల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చిన్నపక లక్ష్మి నారాయణ, వీరేపల్లి వెనకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నివాస ప్రాంగణంలో వైభవంగా మహాపడి పూజ

- గురుస్వామి జ్యోతిశాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీమన్ సి వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో
- వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగిన అయ్యప్పకు పడిపూజ
- నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అయ్యప్ప, మాలాదారులు , భక్తులు, నేతలు కార్యకర్తలు

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 03వ మహపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, సినీ నటుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.. అయ్యప్ప స్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.అయ్యప్ప దీక్ష చాలా గొప్పదని, కులమత, ప్రాంత, వర్ణ, వర్గాలకు అతీతంగా ప్రతిఒక్కరూ మాలధరిస్తారని, అయ్యప్ప వారిలోనే కొలువై ఉంటారని అన్నారు. ప్రతీ ఒక్కరు వారి వారి ఆచారాలకు తగిన విధంగా దైవ చింతన ను కలిగి ఉండాలని, అలా చేయడం వల్ల మనసు అదుపు లో ఉంటుందని తెలిపారు.. మనసు లో అదుపు లో ఉంటే చెడు వైపు మన దృష్టి వెల్లదని తెలిపారు.నియెజకవర్గ ప్రజలు ప్రతీ ఒక్కరు అష్ట ఐశ్వర్యాలు , ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామి ని వేడుకుంటున్నాని తెలిపారు. నకిరేకల్ లోని ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి నూతన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవం



లో కుటుంబ సభ్యులతో కలిసి పడి పూజ ను నిర్వహించారు. నియోజకవర్గ నలుమూల నుండి వందలాది తరలి వచ్చిన స్వాములు స్వామి శరణం..అయ్యప్ప శరణం.. అంటూ ఆలపిం చిన కీర్తనలతో పన్నాలగూడెం పరిసరాలు భక్తి పారవశ్యం లో మునిగిపోయాయి. ఎమ్మెల్యే గారు స్వయంగా కుమారుడితో కలిసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, చక్ర స్నానం, జలాభిషేకంతో సుమారు 5 గంటలు ప్రత్యేక



పూజలునిర్వహించారు.స్వామికి ప్రత్యేకపూలతో పుష్పాభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వాములు అల్పాహార ప్రసాదాలను వడ్డించారు. ఘనంగా నిర్వహించిన మహాపడిపూజలో స్వామి శరణు ఘోషతో పన్నాలగూడెం మార్మోగింది. పడి సన్నిధానాలు, గురు స్వాములు, రుత్విజుల వేద మంత్రోచ్ఛరణలు, శరణుఘోషతో అత్యంత వైభవంగా మహాపడిపూజ సాగింది కార్యక్రమం లో పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిలుగా

గురుస్వామి జ్యోతిశాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీమన్ సి వెంకటేశ్వర శర్మ ,వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకానికి ఆమోదం తెలిపి 1800 కోట్లు కేటాయించినందుకు
# ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు ధన్యవాదాలు : సిపిఐ

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
ఫ్లోరైడ్ తో జీవచ్ఛవాలుగా కరువు ఎడారితో ఉన్న మునుగోడు దేవరకొండ నియోజకవర్గం సాగు,తాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ 1800 కోట్లు కేటాయించి ఏదుల నుండి నీరు తీసుకొనుటకు ఆమోదం తెలిపినందుకు సిపిఐ ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను సిపిఐ ప్రతినిధి బృందం సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ శాసన సభ్యులువి యాదగిరిరావు.కలసి ధన్యవాదాలు తెలిపారు

సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయకుతో కలిసి సిపిఐ ప్రతినిధి



బృందం ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

కరువు ఫ్లోరైడ్‌తో సతమతమవుతున్న దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం కోసం దశాబ్దాలుగా సిపిఐ పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, పాదయాత్రలు నిర్వహించడం జరిగినది. ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారానికి సాగునీరు ఏకైక మార్గమన్నారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలని స్పష్టత లేకపోవడంతో ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకం మీద ప్రత్యేక. శ్రద్ధ పెట్టినందుకు సిపిఐ పార్టీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జీవో విడుదల చేసేదాకా పోరాటం ఆగదు

### - ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):**
సివిల్ సప్లై హమాలి కార్మికుల పెరిగిన హమాలి రేట్ల జీఓ విడుదల చేసేదాకా పోరాటమాపే ప్రసక్తి లేదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై కార్మికులు నిర్వహించారు, . ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమాలి రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు అక్టోబర్లో అగ్రిమెంట్ జరిగినప్పటికీ జీవ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెరగడం లేదని అయినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇస్తానన్న రేట్ల ప్రకారమే చేస్తామని అంగీకరించామని అన్నారు. ఒప్పుకున్న రేట్ల జీవో కూడా




విడుదల చేయకుండా ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలం బిస్తున్నారని ప్రశ్నించారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిన ఇంకా రేపు మాపు అంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. 26 రూపాయల నుంచి 29 రూపాయలకు పెరిగిన హమాలి రేట్లు వెంటనే అమలు చేయాలని సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియర్స్ బకాయిలు మొత్తం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యకు పరిష్కారం ఆలోచించకుండా బెదిరింపులకు పాల్పడుతూ పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని పనులు చేయించాలని చూడడం విచారకరమని అన్నారు. అమాలి కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సొంత గోదాంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్మికులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ధర్నా చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠికి మెమోరాండం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు శ్రీనివాస్ భద్రయ్య ఆంజనేయులు నాగరాజు వెంకటయ్య లింగయ్య లింగస్వామి జానయ్య మహేష్ నాగయ్య కృష్ణయ్య పూల శ్రీను రఘు చంటి ధర్మ సత్యం లక్ష్మయ్య అశోక్ అంజి లింగం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇంట్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి : సిపిఎం

**నల్లగొండ టౌన్, జనవరి 6(వార్తా వేదిక సూర్య):** నలగొండ పట్టణంలోని గొల్లగూడ హాస్పిటల్ నుండి పెద్ద బండ వరకు రోడ్డు వెడల్పులో ఇల్లు కూలిపోయిన బాధి తులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్‌వెడల్పు కార్యక్రమం చేపట్టిన సందర్భంలో జిల్లా కేంద్ర హాస్పిటల్ నుండి పెద్ద బండ సెంటర్ వరకు సుమారు 60 ఇండ్లు పూర్తిగా కొన్ని పాక్షికంగా కొన్ని కోల్పోయినారని అన్నారు. ప్రభుత్వం స్థలం తీసుకున్నప్పటికీ ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు. మిగిలిన స్థలంలో ఇల్లు కట్టుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిం దని అన్నారు.

ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే ఇల్లు నిర్మించుకొని ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవనం కొనసాగిస్తు



న్నారని అన్నారు. వీరందరూ ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలు. ఇండ్లు కోలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో 20,42,43 వార్డు పరిధిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌తో సంబంధం లేకుండా పొజిషన్ ఆధారంగా ఇందిరమ్మ ఇంటి మంజూరు చేసి ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ 20, 42,43 వార్డుల రోడ్డు వెడల్పులో ఇల్లు




కోల్పోయిన బాధితులు సుంకరబోయిన లక్ష్మి, మన్నె శంకర్ కొత్త అశోక్ లక్ష్మీ , చింతల,సైదమ్మ చింతల యాదమ్మ, బోళ్ళ రమేష్ , బోళ్ల రాము, సోమ గాని లక్ష్మణ్ సోమ గాని రాము, వై సుజాత , కొత్త సోమలింగం, బోయ పెల్లి చంద్రమ్మ, జి మంగమ్మ, కే జ్యోతి, మచ్చ లింగయ్య, ఖమ్మంపాటి మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

- కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో ప్రయాణం
- ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే.
- తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు
- కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జనవరి 6 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రావుల వెంకటయ్య కరెంట్ షాక్‌తో మృతి చెందారు. రావుల వెంకటయ్య బీఆర్ఎస్‌లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ కుమారుడు రావుల రమేష్‌కు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండిషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే. ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్



పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగా రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు,వస్కుల కృష్ణయ్య, గుండాల రాజేష్, వాడిత్య బాలు, తదితరులు పాల్గొన్నారు.

## 'గేమ్ చేంజర్' అద్భుతంగా ఉండబోతోంది : ఎస్ జే సూర్య

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఇప్పటికే చిత్రయూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో జోరు పెంచింది. క్రమంలో ప్రముఖ నటుడు ఎస్ జే సూర్య మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..



**'గేమ్ చేంజర్' అవకాశం ఎలా వచ్చింది? శంకర్ గారితో పని చేయడం ఎలా అనిపించింది?**

శంకర్ నన్ను గేమ్ చేంజర్ కోసం పిలిచారు. గేమ్ చేంజర్ సెట్‌లో ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసుకుంటూ వెళ్లాను. నా పర్ఫామెన్స్ చూసి శంకర్ ఇంప్రెస్ అయ్యారు. ఈ సినిమాలో నటనను చూసే నాకు ఇండియన్ 2లో అవకాశం ఇచ్చారు. శంకర్ తో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కీ ఉంటుంది. ఆయన ప్రతీ ఒక్క కారెక్టర్‌ను నటించి చూపిస్తారు. ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేస్తే స్క్రీన్ మీద మ్యాజిక్‌లా కనిపిస్తుంది.

**రామ్ చరణ్‌తో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?**

రామ్ చరణ్ అద్భుతమైన నటులు. ఆయన గ్లోబల్ స్టార్‌గా ఎదిగారు. ఆ స్టార్‌లో ఓ గొప్ప నటులున్నారు. ఈ చిత్రంలో ఆయన డిఫరెంట్ షేడ్స్‌లో కనిపిస్తారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా ఎంతో హుందాగా కనిపిస్తారు. అప్పన్న పాత్ర అయితే లైఫ్ టైం గుర్తుండిపోయేలా ఉంటుంది. ఆ అప్పన్న పాత్రలో రామ్ చరణ్ అద్భుతంగా నటించారు.

**గేమ్ చేంజర్‌లో పని చేస్తున్నప్పుడు మీలో ఉన్న దర్శకుడు ఎప్పుడైనా బయటకు వచ్చారా?**

ప్లేయర్‌గా ఆడుతున్నప్పుడు ఆట మీద దృష్టి పెట్టాలి. పక్క చూపులు చూడకూడదు. నటుడిగా ఉన్నప్పుడు కేవలం నటుడిగానే ఆలోచించాలి. అయినా శంకర్ కి సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయి నాకు లేదు. ఆయన చాలా విజనరీ డైరెక్టర్. రాజమౌళి వంటి వారే శంకర్ గురించి గొప్పగా చెప్పారు. ఓ కథను నమ్మి డబ్బులు పెడితే ఇంత బాగా తిరిగి వస్తుందని నమ్మకం కలిగించిందే శంకర్ అని రాజమౌళి సర్ చాలా గొప్ప విషయాన్ని చెప్పారు.

## డల్లాస్‌లో 'డాకు మహారాజ్' ట్రైలర్



నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు అందరూ ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. 'డాకు మహారాజ్' ట్రైలర్ విడుదల కార్యక్రమం డల్లాస్ లో ఘనంగా జరిగింది. భారత కాలమానం ప్రకారం ఈ ఉదయం 8:39 కి ట్రైలర్ ను విడుదల చేశారు. 2 నిమిషాల 44 సెకన్ల నిడివితో రూపొందిన 'డాకు మహారాజ్' ట్రైలర్ అద్భుతంగా ఉంది. "అనగనగా ఒక రాజు ఉండేవాడు. చెడ్డ వాళ్ళంతా ఆయనను డాకు అనేవాళ్ళు. మాకు మాత్రం మహారాజ్." అంటూ ఒక పాప వాయిస్ తో ట్రైలర్‌ను ప్రారంభించిన తీరు మెప్పించింది. డాకు మహారాజ్ గా బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు అమోఘం. నందమూరి బాలకృష్ణ పాత్ర విభిన్న కోణాలను కలిగి ఉంది. విభిన్న రూపాలలో ఆయన సరికొత్తగా కనిపిస్తున్నారు. మొదట డాకు మహారాజ్ గా, తరువాత ఒక చిన్నారిని రక్షించే నానాజీగా విభిన్న కోణాలలో కనిపిస్తున్నారు. దర్శకుడు బాబీ కొల్లి బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో అభిమానులు, ప్రేక్షకులు మెచ్చేలా సరికొత్తగా చూపిస్తున్నారు.

## ఉత్కంఠభరితంగా 'కానిస్టేబుల్' టీజర్

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌లకు ఆడియెన్స్ ఎప్పుడూ మొగ్గు చూపుతూనే ఉంటారు. అలాంటి ఓ ఇంటెన్స్ జానర్ మూవీతో వరుణ్ సందేశ్ రాబోతున్నారు. వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం "కానిస్టేబుల్". ఈ చిత్రంతో మధులిక వారణాసి హీరోయిన్‌గా పరిచయం కానున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ మూమెంట్స్ ఇచ్చేలా ఉంది. ఓ అమ్మాయి అతి దారుణంగా హత్యకు గురవ్వడం, ఆ హత్యను ఛేదించే పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ మరియు ఆర్ఆర్ క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కు తగ్గట్టుగా ఉన్నాయి. ఈ టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. నాలుగు భాషల్లో ఈ టీజర్ అందుబాటులో ఉంది.

ఈ టీజర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ..లి 'కానిస్టేబుల్ టీజర్ ఉత్కంఠభరితంగా ఉంది. వరుణ్ సందేశ్ కానిస్టేబుల్‌గా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారని అర్థం అవుతోంది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి అని అన్నారు.



## 'తండేల్' నుంచి శివ శక్తి సాంగ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ "బుజ్జి తల్లి" సెన్సేషనల్ హిట్ అయింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. ప్రోమోతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మేకర్స్ ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సెకండ్ సింగిల్ "నమో నమః శివాయ" లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. మహాదేవ్ స్మరణతో కూడున్న శివ శక్తి పాట బ్రెత్ టేకింగ్ మాస్టర్ పీస్. ఈ సాంగ్ డ్యాన్స్, డివోషన్, గ్రాండియర్ విజువల్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్ ఆకట్టుపడేస్తున్నాయి. ట్రాక్ పవర్ ఫుల్, భక్తి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. జొన్నవిత్తుల సాహిత్యం శివుని సర్వశక్తి, ఆధ్యాత్మికత సారాంశాన్ని అద్భుతంగా చూపించింది, అనురాగ్ కులకర్ణి వోకల్స్ డైనమిక్‌గా వున్నాయి. హరిప్రియ సోల్ ఫుల్ వోకల్స్ తో ఆకట్టుకుంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరొక హైలైట్, ఇది మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. డ్యాన్స్ ద్వారా భక్తి గాథను అందంగా వివరిస్తూ, శివునికి పవిత్రమైన బ్యాక్‌డ్రాప్ లో కొరియోగ్రఫీ ఆకట్టుకుంది. 'లవ్ స్టోరీ'లో తమ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లీడ్ పెయిర్ నాగ చైతన్య, సాయి పల్లవి ఈ పాటలో మెస్మరైజ్ చేశారు.



# స్పోర్ట్స్ | SPORTS

## ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన

### మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్

రాహుల్ ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసిందని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ప్రదర్శన ఆందోళనకరంగా మారిందని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్ 3-1తో గెలుచుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. మరోవైపు భారత్ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను గల్లంతు చేసుకుంది. టీమిండియా ప్రదర్శనపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హర్భజన్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరు ప్రస్తావించకుండా విమర్శలు గుప్పించిన హర్భజన్ సింగ్.. సీనియర్ బ్యాటర్లు అయిన రోహిత్ శర్మ, కోహ్లీలకు కూడా చురకలంటించాడు. 'రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడే టీమిండియా మెరుగ్గా ఆడింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచాం. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2024 సాధించాం. కానీ ఆ తర్వాత ఆకస్మాత్తుగా భారత జట్టుకు ఏమైందో నాకు అర్థం కావడం లేదు. గత ఆరు నెలల్లో శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయాం. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై వైట్‌వాష్‌కు గురయ్యాం. తాజాగా ఆస్ట్రేలియా చేతిలో 3-



1తో సిరీస్ కోల్పోయాం. ఒక్కసారిగా పతనమైనట్లు అనిపిస్తోంది.కోహ్లీ, రోహిత్ ఎవరైనా ఆట కంటే ఎవరూ ముఖ్యం కాదు. కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే వంటి మ్యాచ్ విన్నర్లు సైతం జట్టులో చోటు కోల్పోయారు. టీమిండియా సూపర్ స్టార్ సంస్కృతిని వదిలి పెట్టాలి. అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్‌లకు ఒక్క అవకాశం ఇవ్వలేదు. పేరున్న ఆటగాళ్లను కాకుండా బాగా ఆడే ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. జస్ప్రీత్ బుమ్రా లేకుంటే ఈ సిరీస్‌లో టీమిండియా 0-5తో క్లీన్ స్వీప్ అయ్యేది. అతను అసాధారణ బౌలింగ్‌తో తొలి టెస్ట్‌లో విజయాన్నందించాడు. మిగతా మ్యాచ్‌ల్లో అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయవకాశాలను అందించాడు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడుతాడా? లేదా?

ఆస్ట్రేలియా పర్యటనలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర నిరాశలో ఉన్న టీమిండియా అభిమానులను మరో విషయం కలవరపెడుతోంది. ఆసీస్ పర్యటనలో వెన్ను గాయానికి గురైన టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా.. అప్‌కమింగ్ ఐసీసీ టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆడుతాడా? లేదా? అనే విషయం ఆందోళనకు గురి చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రాకు వెన్ను నొప్పి తిరగబెట్టిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయడంతో అతని బ్యాక్‌పై అధిక లోడ్ పడింది. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లోనే అసౌకర్యానికి గురైన బుమ్రా.. వెంటనే ఫిజియోలకు సమాచారమిచ్చాడు. దాంతో అప్రమత్తమైన బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లి స్కానింగ్ తీయించారు. బుమ్రా తిరిగి వచ్చి బ్యాటింగ్ చేసినా.. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. బుమ్రా గైర్హాజరీలో స్వేచ్ఛగా ఆడిన ఆసీస్ ఆఖరి టెస్ట్‌ను 6 వికెట్ల తేడాతో గెలిచి 3-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ఓడినా.. బుమ్రా 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే బుమ్రా వెన్ను గాయంతో బాధపడుతున్నాని, అతన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పాడు. ఆ తర్వాత అతని గాయానికి సంబంధించిన అప్‌డేట్ ఎవరూ ఇవ్వలేదు. బీసీసీఐ కూడా ఇప్పటి వరకు బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్కానింగ్ రిపోర్ట్‌ల్లో ఏం వచ్చింది? బుమ్రా గాయం తీవ్రత ఎక్కువగా ఉందా? మాములు గాయామా? అనే సందేహాలు అభిమానులను వెంటాడుతున్నాయి. ఒకవేళ బుమ్రాకు గ్రేడ్ 1 గాయి అయితే అతనికి 3 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడు. నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడు.




## ఐర్లాండ్‌తో భారత్ మూడు వన్డేల సిరీస్

### భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

ఐర్లాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించారు. స్మృతి మంధాన సారథ్యంలోని ఈ సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ఎంపిక చేసింది. దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లు నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. ఇందులో హర్మన్‌ప్రీత్, రేణుక ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఐర్లాండ్ సిరీస్ కోసం సయాలీ సత్‌ఘరే రూపంలో టీమిండియాలో కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిష్త్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల %వాణ×% సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. ఈ ఏడాది మహిళల ప్రపంచకప్ 2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత, ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. జూన్-జూలైలో టీ20, వన్డే సిరీస్‌ల కోసం అతడు ఇంగ్లండ్‌లో పర్యటించాల్సి ఉంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది.




**ఐర్లాండ్‌తో భారత మహిళల క్రికెట్ జట్టు..**

స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బానిస్, రాఘవి బిష్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**